శ్రీ భక్తకల్పద్రుమ శతకము

13412

ఓమ్.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీ భక్తకల్పద్రుమశతకము

ఇది

గుంటూరుజిల్లా సత్తెనపల్లితాలూకా

బయ్యవరంగ్రామనివాసులును

సరసకవితాకళాచాతురీధురీణులును

విబుధజనవిధేయులగు

బ్రహ్మశ్రీ భువనగిరి అమరయ్యశాస్త్రులుగారిచే

రచియింపఁబడి

డిటోజిల్లా, డిటోతాలూకాధూళిపాళగ్రామనివాసులును

ప్రబంధకవితాకళాచాతురీధురీణులగు

బ్రహ్మశ్రీ కలనకొలను వెంకటప్పయ్యశాస్త్రులవారిచే

నిర్దుష్టముగాఁ బరిష్కరింపఁబడి

ఏతద్గ్రంథకర్తృజనకులు సుగుణగరిష్ఠులగు

బ్రహ్మశ్రీ భువనగిరి రామావధానులుగారి

ద్రవ్య సహాయముచే

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

బి. కే. స్వామిచే

ముద్రింపఁబడియె.

1919.

వెల. రు. 0-8-0.

ఓమ్

శ్రీ రామచంద్రపరబ్రహ్మణేనమః.

శ్రీ భక్తకల్పద్రుమశతకము.

శా॥ శ్రీవిశ్వాత్మక దేవదేవ కరుణాసింధో జగద్రక్షకా
భావాతీతలసత్స్వరూప మునిహృత్పంకేజ సూర్యా! నిరీ
హా వీరా సురగర్వనిర్మథన! నిత్యానందకల్యాణ! భూ
మా విఖ్యాతచరిత్ర! బయ్యవరరామా! భక్తకల్పద్రుమా॥

మ॥ కవితాగ్రేసరు! సద్దయాకరు నమోఘప్రాభవుం! హృద్విష
ద్విపహుం! ధర్మపథైకవర్తనుల సంద్విజ్ఞాను! దిగ్వ్యాప్తవై
భవు! నస్మద్గురుకల్పకోల్నకులు నప్పయ్యాభిధుం గొల్తు! బ
య్యవరాధీశ సురేశ వంద్య రఘువంశ్యా భక్తకల్పద్రుమా॥

మ॥ కవనంబల్లెద నిన్నుగూరిచి! దివౌకస్తుత్యచారిత్ర! నా
భవముల్ జిమ్మి కృపామతిం మనుప నీభారంబు మున్నాటికిం
భువిలో నాకుగలార సాధకులు రాపుల్ జేసెదీవిష్ణు, బ
య్యవరాధీశ సురేశ వంద్య రఘువంశ్యా భక్తకల్పద్రుమా।

మ॥ పవిభృన్ముఖ్య దిగీశ వంద్య చరణాంబ్జాతా మదీయోక్తులం
దు, విరోధాళులెసంగినన్ మరల సాంధుద్వృత్తిగా జేయు, నీ
భవికప్రజ్ఞయె మూలమంటి గను మంప్పా! నన్ను శ్రీకంఠ! బ
య్యవరాధీశ! సురేశవంద్య రఘువంశ్యా భక్తకల్పద్రుమా॥ 4

మ॥ కవిరాడ్వ్యాహవనాకసావనవిశంకక్రూరదైతేయు! గ
ర్వవిధూతోద్భుత బాహువిక్రమకళాంరంగత్కటాక్షేక్షణా
యవనీభృద్ధవధైర్యమేఘజిత దింవ్యాంగాయదేవాయు! బ
య్యవరాధీశ! సురేశవంద్య రఘువంశ్యా భక్తకల్పద్రుమా॥ 5

మ॥ కువలాస్త్రాభముఖంబు, విభ్రమకళాంకూరంబు, నాదేహసా
ష్టవముం మంజుకిరీటసంయుత శిరఃస్థానంబు, యుష్మద్దయా
నవపూరాప్తి బతంగవంశవర నిచ్చల్ జూపి రక్షింపు, బ
య్యవరాధీశ! సురేశవంద్య రఘువంశ్యా భక్తకల్పద్రుమా॥ 6

మ॥ పవలుం రేలు హృదంతరంబున భవత్పాదాబ్జముల్ నమ్మి సం
స్తవముం జేసితి నన్యదైవములం చెంతన్ బారకీసంస్మృతిన్
దవులన్ నాకుబనేమి ముక్తినిడుమో తండ్రీ! కృపాలోల బ
య్యవరాధీశ! సురేశవంద్య రఘువంశ్యా భక్తకల్పద్రుమా॥ 7

మ॥ అవిసూనున్! గుహునిన్! ప్రభంజనకుమారాగ్రేసరున్! నాకుసం
భవునిన్ కౌశిక శౌనకప్రముఖులన్ బాలించితో తత్కృపా
నవమున్ నాపయిజిమ్ము దీనజనరంక్షా తత్పరాదేవ బ
య్యవరాధీశ! సురేశవంద్య రఘువంశ్యా భక్తకల్పద్రుమా॥ 8

మ॥ దివముల్ సంధ్యలు రాత్రులున్ గలమహాంధిష్టంబునన్ చిత్తబు
చ్చి వివేకంబుగిలేక నీచకృతులన్ చేసేతగావించి ని
న్నవలోకింపగజాలనైతి నిక మాయయ్యా కృపన్ జూడు బ
య్యవరాధీశ! సురేశవంద్య రఘువంశ్యా భక్తకల్పద్రుమా॥ 9

మ॥ అవరోధంబులుబోనడంచి భవదీయామేయచిద్వస్తు వొం
దు వివేకంబొనగూర్చి నాదుమనమందున్ జేరి యందుండున
ట్టి విరోధాళులగూల్చి కీర్తిఘటింపం జేయుమో దేవ బ
య్యవరాధీశ! సురేశవంద్య రఘువంశ్యా భక్తకల్పద్రుమా॥ 10

మ॥ పువులందుం మకరందముం నిలిపి తద్భూమాంసవస్వాద నో
ద్ధవ విజ్ఞానము షట్పదాళికిడి తద్ధ్యంబొప్పరక్షించి తీ
వెం వికుంఠాత్మజ నీపదాబ్జముల సేవే నాకు దిక్కంటి బ
య్యావరాధీశ! సురేశవంద్య రఘువంశ్యా భక్తకల్పద్రుమా॥ 11

మ॥ నవభుక్పాలురె నీమహామహిమ వాంఛానూర్తిం గీర్తింప లే
క విలోలాత్మతఁ గాలి రేను దురితాక్రాంతుండ నింద్యుండ ని
న్నవలోకించి నుతింపనేర్తు నె మహాత్మా గావుమిప్పట్ల! బ
య్యావరాధీశ! సురేశవంద్య రఘువంశ్యా భక్తకల్పద్రుమా॥ 12

మ॥ అవనిం వాగురులం బ్రవేశమగు పన్యాండోద్భవశ్రేణిన
ట్లవశేపాంథత సంసృతిం బడితి మాయాతీత విశ్వాత్మ! నా
యవివేకంబునడంచి బ్రోవవలె కుయ్యాలించి యిప్పట్ల బ
య్యావరాధీశ! సురేరవంద్య రఘువంశ్యా భక్తకల్పద్రుమా॥ 13

మ॥ రవివంశాంబుధిసోమ! దూషణముఖక్రవ్యాదహృద్భీమ! మా
నివరాభీష్టద నిర్జరద్రుమ! భవానీనాథ ధర్మచ్ఛిదో
త్సవభీమా! భృగురాజదర్పహగసీమా! దోర్బలోద్దామ! బ
య్యావరాధీశ! సురేశనంద్య రఘువంశ్యా భక్తకల్పద్రుమా॥ 14

మ॥ భువనాధీశ్వర! శంఖచక్రధర! కంబుగ్రీవ! శార్ఙ్గోలస
ద్భువనోద్భూతదళాయతాక్ష! మునిసంపూజ్యా! రమేశా! స్వయం
భువ! విజ్ఞానమయాస్మయాపహా! ముముక్షుస్తుత్యచారిత్ర! బ
య్యావరాధీశసురేశవంద్య రఘువంశ్యా భక్తకల్పద్రుమా॥ 15

మ॥ అవికారంబు విశుద్ధ మవ్యయ మచింత్యం బప్రమేయంబునై
భువినొప్పారు భవత్స్వరూపము సతంబుం నమ్మి సేవించు నం
గవిహీనుల్ శమనార్తి నొందుదురె మోక్షంబర్థిగై కొంద్రు బ
య్యావరాధీశ! సురేశవంద్య రఘువంశ్యా భక్తకల్పద్రుమా॥ 16

మ॥ భువనాధీశ్వర నిన్నుతింపక మహామూఢాత్ములై యాజవం
జవవారాశిని మున్గుచుందురహహా స్వామీ ననుం యుష్మదీ
యవలత్పాదములందు జేర్పుము మహాత్మా సిద్ధిసంకల్ప! బ
య్యావరాధీశ! సురేశవంద్య రఘువంశ్యా భక్తకల్పద్రుమా॥ 17

మ॥ దవరూపంబగు సంస్కృతిన్ బడి నితాంతక్లేశసంయుక్తి గే
శవ నీనామములన్ దలంపక దురాశాబద్ధులై నట్టి వ
న్నవలోకించి తరింపజేయుమి నోయయ్యా మనస్ఫూర్తి! బ
య్యవరాధీశ! సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 18

మ॥ అవలేపంబునడంచి మోదముసమాయత్తైకచిత్తంబునన్
దవులన్ జేసి భవత్స్వరూపము మదిన్ ధ్యానించినన్ మోక్షమ
బ్బు విహంగోత్తమవాహ! మానిజనిసంపూజ్యా రమాలోల! బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 19

మ॥ అవలీలన్ గ్రతుకార్యరక్షణకు విశ్వామిత్రమౌనీంద్రు వెం
ట వెసన్ బోయి పథాంతరంబున విమూఢస్వాంతయౌ తాటకిన్
భువిపైగూల్చి ప్రశస్తిగాంటివహహా భూనాయకోత్తంస! బ
య్యవరాధీశ! సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 20

మ॥ అవనీభారము నిర్వహింపగ సురేంద్రారాతులన్ ద్రుంపగా
రవివంశంబునబుట్టి యాజిని కృతార్థప్రాభవున్ జేసి తీ
వపురా నన్ గృపనాదరింపగ మహాత్మా నీవెపోధాత్రి బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 21

మ॥ శ్రవణానందముగా భవత్కథల నశ్రాంతంబుగీర్తించి భ
క్తవరేణ్యుల్ మునుదుష్కృతావళుల మొత్తంబూడ్చి నిర్వాణసౌ
ఖ్యవిలాసంబుల దేలిరంచని మహాగ్రంథంబులన్ వింటి బ
య్యవరాధీశ! సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 22

మ॥ అవలీలన్ దనపూర్వకర్మముల సన్యస్తాత్మవృత్తిన్ హరిం
చి విధీంద్రాదుల కందరానిపదవిన్ సేవింపగాబాడి స
త్కువమాభక్తిగలట్టిమానిసికి నిక్షోణీస్థలిన్ నేడు బ
య్యవరాధీశ! సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 23

మ॥ సవనౌఘంబులుగావు, గొప్పనదులన్ స్నానంబులున్ గావు భూ,
రివసావాసము లేవిగావిక ధరిత్రిన్ భక్తితో నీదు సం
స్తవమున్ జేసినచాలు మోక్షమరచేతన్ గ్రాలు నిక్కంబు బ
య్యవరాధీశ! సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 24

మ॥ అవిమృశ్యం బనివాచ్య మప్రతిహతం బశ్రాంతమున్ సౌష్ఠవం
బవలోక్యంబగునీదురూపము మనఃత్మాగాంచగా నెంత వా
డవిమూఢాత్ముడ నిన్నుతించెద పిచండన్యస్త జీవౌఘ! బ
య్యావరాధీశ! సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 25

మ॥ భవదంఘ్రిద్వయిగాంచనట్టి కనులన్ పద్మాక్ష మీసత్కథా
శ్రవణంబెప్పుడుచేయనట్టి శ్రవముల్ చర్చింపగా వ్యర్థమం
చు వరిష్ఠుల్ మునుజెప్పిరీశనిను నిచ్చోబూజగావింతు బ
య్యావరాధీశ! సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 26

మ॥ పవమానోద్భవునిన్, గుహోత్తముని, నప్పార్థున్ రమానాథునిన్
భవదీయాదరసత్కటాక్షముల శేవన్ జూపి రక్షించితీ
వెవెసన్ నన్నిటుచేర్చిబ్రోచుటకు నీవేదిక్కు నిక్కంబు, బ
య్యావరాధీశ! సురేశవాద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 27

మ॥ అవతారంబులుదాల్చినావుపది భక్తానీకముప్పొంగ ము
న్నవమానంబులొనర్చినావు రిపులన్ హార్దాబ్ధిదేలించినా
వవనీశాశుల నీచరిత్రములు శక్యంబౌనె కీర్తింప బ
య్యావరాధీశ! సురేశపంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 28

మ॥ నవనీహార! దరాబ్జహీర! కరిభిన్నాగేంద్ర! నాగేడజో
ద్భవులన్ నుల్లసమానకీర్తిగల నీదార్ఢ్యంబు వేనోళ్ళతో
మివులన్ స్తోత్రముజేయజాలుదురె సామీ యద్భుతంబంటి బ
య్యావరాధీశ! సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 29

మ॥ అవనీభృద్ధరులన్ మహాటవుల పంచాంజ్గంత రాళంబునన్
వివిధక్లేశములన్ భరించి జపముల్ విశ్రాంతిగా జేయనే
ల్ప విరాగస్థితి నొక్కసారిమదిలో రామాయనంజాలు బ
య్యావరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 30

మ॥ వివిధామ్నాయములన్ బఠించినమహావిద్వాంసుడైనన్! జటా
నివహంబుల్ దరియించినన్! నరునకున్ నిర్వాణసౌఖ్యంబిలన్
లవమున్ జెందునె భక్తిలేక! మునిహృద్రాజీవరోలంబ! బ
య్యావరాధీశ! సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 31

మ॥ అవగీర్ణంబగు నీమహాగుణములఁ దత్యాసక్తి నెంచంగ! సం
ద్రవిధీశాదులు జాలరే నరుడ నింద్యఁప్రాయుడఁ నన్ను నీ
వవమానింపక బ్రోచితేని దొరవీఁ వంచాత్మలో నెంతు బ
య్యవరాధీశ! సురేశవంద్య రఘువఁర్యా భక్తకల్పద్రుమా॥ 32

మ॥ నవపంకేరుహలోచనా! భవమరుఁన్నాథార్చనీ యామహా
జవయుక్ప్రతతురంగ సత్ప్రధన భుఁక్సంస్తోత్ర పాత్రానినుఁ
స్తవముఁ జేసితి బ్రోవుమో జనకరాఁడ్జామాత సర్వేశ బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువఁర్యా భక్తకల్పద్రుమా॥ 33

మ॥ భవవారాసిని మున్గికొందరు ప్రపంచభ్రాంతి విక్రాంతులై
భవనశ్రేణుల ద్రవ్యపాళులను విభ్రఁష్టాత్ములై నమ్ముచుఁ
భవితవ్యంబునుగాన రేరు జనులఁప్పావారి నేమందు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువఁర్యా భక్తకల్పద్రుమా॥ 34

మ॥ అవగాధంబులు జేసినేనెఱుగ ఁ దివ్యక్షేత్రముల్ మెట్టలే
ద విశర్ణంబులొనర్పలేద హరహంఁచాత్మఁ నిన్నుఁ నమ్మి! సం
స్తవముఁ జేసితి నాదుశక్తికొలఁదిఁ ఁ స్వామీ కృపఁ జూడు! బ
య్యవరాధీశ! సురేశవంద్య రఘువఁర్యా భక్తకల్పద్రుమా॥ 35

మ॥ ఎవరైనఁ మదిలోనిరంతరము తాఁరిద్వేష్టకామార్థులై
భువనాధీశ్వరు నిన్నరక్షణము రేఁపుఁ మాపుగీర్తించి! రే
ని విపజ్జాలములఁ జయించి వెసనిఁన్నే బొందుదుఁ ధాత్రి బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువఁర్యా భక్తకల్పద్రుమా॥ 36

మ॥ చెవులుఁ !కన్నులు పాదముల్ కరములుఁ !జిహ్వాఁ! విసృష్టించి!వ్య
ర్థవిధిఁ గ్రాలగ జేసితీవు పరమాఁర్థంబేదియుఁ గానరా
దవలఁ! నారక హేతువయ్యె భవదీఁయాసక్తిబుట్టించు! బ
య్యవరాధీశ! సురేశవంద్య రఘువఁర్యా భక్తకల్పద్రుమా॥ 37

మ॥ అవసర్గంబుగ నీపదాబ్జములు నఁత్యాసక్తితో నెంచు! మా
నవుల శ్రాంతము నీకురంగట మహాఁనందంబుగానుండు రం
చువివేకుల్! స్మృతులందు జెప్పువిని నిఁచ్చో వేడితిఁ బ్రోవు బ
య్యవరాధీశ! సురేశవంద్య రఘువఁర్యా భక్తకల్పద్రుమా॥ 38

మ॥ ద్రవిణంబుల్ హయముల్ సతీసుతులు హర్మ్యశ్రేణులున్ భోగముల్
నవరంబౌ తపనీయభూషలు జరీశాల్వల్ తిరంబంచు నీ
భువిలో గొందరు వాగుచుందురవివమ్ముల్ జెందు నిక్కంబు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 39

మ॥ అపురాసర్వజగన్నియామకుడవై యానందరూపుండవై
రవిచంద్రాదులు నీటిమధ్యమున చాలన్ బొల్తుచుందాన నీ
వవికారంబుగ జెన్నసంగితివి మాయయ్యా విచిత్రంబు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 40

మ॥ ఎవడున్ నిశ్చలమానసంబునను నిన్నంతేనికీర్తింప బం
ధవిముక్తిన్ సకలామరాధిపులకందన్ రానిమోక్షంబు గూ
ర్తువటంచున్ వినినేదలంచితి నిరూఢప్రక్రియన్ బ్రోవు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 41

మ॥ అవివేకుల్ స్వమతాభిమానమున దూరాన్వేషబుద్ధిన్ మహా
త్మ విశేషంబుగ నిన్దలంపరు మిథ్యాగ్మాత్సర్యులై ధాత్రి శై
శవులన్ బోల్కి జరింత్రు వారలకు మోక్షంబెట్లు ప్రాప్తించు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 42

మ॥ రవియున్ జీకటులన్ హరించు జలముల్ దాహంబునున్ జిమ్ము రు
గ్నివహంబుల్ హరియించువైద్యుడు మనీషప్రౌఢినట్లే మదీ
య విపజ్జాలములన్ హరించి గనుమయ్యా నన్ను శ్రీకంఠ బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 43

మ॥ అవినీతుండను మూఢమానసుడ దుష్టాగ్రేసరున్ నన్ బరా
భవమున్ జేయక నీయెడన్ నిలుపుమో భవ్యాత్మ నేనేరితో
మివులన్ జెప్పగబోయెదో యిపుడు నమ్మి న్నిన్ను సేవింతు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 44

మ॥ కువలారాతి సమస్తవాహినుల దంతుండై ప్రకాశించుపో
ల్కి విరావంబుగ పద్మజాండముల యాలీలన్ బ్రవర్తించి బ్ర
హ్మవిదావాళికి దోతువయ్య పరమాత్మా ప్రత్యహంబీవు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 45

మ॥ రవిచంద్రుల్ నయనంబులున్ దలప నార్యానాథుడే మిత్రుడున్
దివిజుల్ భృత్యులు పారికాంక్షులు కవీంద్రప్రుల్ కపిశ్రేణు లీ
యవనిన్ సేవకులీమహామహిమ నీయందే విజృంభించె, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 46

మ॥ భువనంబుల్ గడుద్రావుచో మెసగుచో బోధించి భాషించుచో
కోవనంబల్లెడుచో నవాంతరమహాకష్టంబులన్ బొందుచో
స్తవమున్ జేయకృతార్థుడౌను నిజమోహాంతంద్రీ! జగద్రక్ష! బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 47

మ॥ అవనీదేవు డజామిళుండు వృషలీవ్యాసక్తుడై దాసితో
సవనారాచరిరంసలన్మెలగి తజ్జన్మావధిన్ దోగి మృ
త్యువు దార్కొన్నతరిన్ నిన్నున్ దలచి సాయుజ్యంబునున్ బొందె బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 48

మ॥ దివిజుల్ సాధ్యులు కిన్నరుల్, పతగులున్ దేవారులున్ సిద్ధపుం
గవులున్ జాలరు సన్నుతింపగ మహాకష్టంబు మాబోంట్లకున్
నవపంకేజవిశాలనేత్ర కరుణన్ మన్నించు నన్నిప్డు, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 49

మ॥ అవనిన్ గొందరు పొట్టకూటికయి వేదాంతంబులంచున్ ధనా
ప్తి వడిన్ మర్త్యులచేరదీసి మది శబ్దబ్రహ్మప్రసంగాళిచే
త, విరాళిన్ గొలిపింతురార పరమాత్మా నిన్ను వోనాడి, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 50

మ॥ పవమానోద్భవుడే మొసంగె గుహుడున్ బ్రహ్లాదుడక్రూరుడున్
రవిపుత్రాదులు కాన్కలేమిడిరి గారాబంబునన్ వారలన్
కవిరాడ్వాహ బిరాన బ్రోచితటులే గా నాదయన్ జూడు, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 51

మ॥ చేవులన్ గ్రాలెడు మీగడల్ కరిజలర్కల్ ద్రాక్షలున్ పన్సలి
క్షువులున్ క్షీరము లిడ్డనల్ ఘృతములున్ ఖర్జూరముల్ నీకుగా
వవనిన్ నీదగునామమాధురికి సర్వాత్మా పరంధామ, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 52

మ॥ అవమర్యాదకుపాత్రుఁడన్ శఠుఁడ దంభ్యజ్ఞానశూన్యుండ ని
న్నవలంబించితి నేరముల్ సయిచి శిష్యప్రాయునింగా మరు
ద్భవునిన్ మాదిరి బ్రోతువీవనిమదిన్ ధ్యానించితిన్ నేఁడు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 53

మ॥ తవుఁడున్ నేనని వేదముల్ స్మృతు లబద్ధంబంటినో పెద్దలన్
బోవరున్ గన్నులకంటిదూరితినో యేమోచిత్రమిప్పట్ల న
న్నవలోకింపవు నామొరల్వినవు నాయంబొ నె నస్వీడ, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 54

మ॥ అవలేపుల్ పితృమాతృఘాతకులు స్వర్ణస్తేయులున్ తీర్థప
త్నివిలాసుల్ స్వమతాభియాతులు ధరిత్రిన్ గాలిరో దేవ నీ
వవలీలన్ దదవజ్ఞలన్ విడచి భక్తానీకమున్ బ్రోవు, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 55

మ॥ రవిపుత్రానుచరప్రతానుల మహారావంబులన్ విన్న న
ట్టి వివేకజ్ఞునకైన మానసమునట్టిట్టాను రామయ్యా యా
యవరోధంబులద్రోయుకన్ మనుపరా వయ్యా నిరీక్షింతు, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా! భక్తకల్పద్రుమా॥ 56

మ॥ లవణాంభోనిధిగట్టనేరికగు శౌర్యప్రాభవుండైన వి
శ్రవసాపత్యురణాంగణంబున సమర్త్యవ్రాతముల్ జూడ ధ
ర్మవిధిన్ జంపఁగ నెవ్వఁడోవు బలె రామా నీకెకాకట్లు, బ
య్యవరాధీశసురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 57

మ॥ భవముల్జిమ్మి దయామతిన్ మనుప నీభారంబు భాస్వత్కులో
ద్భవ నన్నన్యునిగాదలంచి కృపసంభావింప వేమో మదీ
య విపద్దానులడంతువంటి వెస గుర్వ్యాలించి మన్నించు, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 58

మ॥ అవనీశాఖులవేద ద్రవ్యమునకున్ నత్యాశత్లో దుష్టమా
నవసాంగత్యముఘోర నీపదములన్నా నమ్మియున్నాఁడ నా
భవమున్ భాజనమైదలిర్పఁగ రహిం పద్మాక్షు చేయుండు బ
య్యవరాధీశసురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 59

మ॥ అవినాభావమసంగమప్రతిహతం • బశ్రాంతముం సత్యముం
అవిలక్ష్యం బవిమృశ్యముం వృజినహం • బామద్రవ్యజోత్యేధముం
అవశం బైన భవత్స్వరూపము మహా•త్మా జూపునాకిప్డు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువ•ర్యా భక్తకల్పద్రుమా॥ 60

మ॥ ఎవనిం బ్రార్థన జేతు నన్నుదయతో • నింపొందరక్షింప నిం
క! వినీలాభ్రశరీరనే నితరులం • గాంక్షించి కీర్తింపనీ
సవిధప్రాప్తికి నేల్కొగడ్చితిహరీ • జాగేల గైసేయు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువ•ర్యా భక్తకల్పద్రుమా॥ 61

మ॥ అపురా! నీను హిమంబగణ్యము మణీ•హారంబునం సూత్రము
ల్లవలోకింప చరాచరాత్మక జగం•బంతం విశిష్టుండవై
తపురంగాక తదావకృత్యములనం•తా నీకు లేవెప్డు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువ•ర్యా భక్తకల్పద్రుమా॥ 62

మ॥ తవభక్తిం బ్రకటించువానివయి సం•ద్దాక్షిణ్యవృత్తిం జరిం
పవు! నీమానసముం భృశాచ్ఛిలయొ! దే•వా యట్లుగాకున్న నా
స్తవముం వీనుల జేర్పవెందుకు మహా•త్మా జెప్పుమిప్పట్ల బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువ•ర్యా భక్తకల్పద్రుమా॥ 63

మ॥ అవనిం! ద్రిమ్మరుపేదవానికొక ద్ర•వ్యంబున్న భాండంబు! సం
భవమైనం! యతడెట్టివృత్తి బలుతే•వం జెందునో యట్టి! వృ
త్తివడిం జెందితి నిన్ను నమ్ముకొని దై•తే యాశపాయిప్డు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువ•ర్యా భక్తకల్పద్రుమా॥ 64

మ॥ ఎవరేమన్నను కారణాంతరములం•దేదేమి వాటిల్లినం
యవినా కెందుకు నీపదాబ్జములె దిక్కం•టిం నన్ బ్రోవరా
యపనీభృత్తనయేశమిత్రినఖిలా•ధ్యక్షోరమాలోల! బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువ•ర్యా భక్తకల్పద్రుమా॥ 65

మ॥ పవలుం! రేలును! భేదమెంచక మహా • పాపంబు లజ్ఞానబం
ధవిశేషంబున నాచరించితి యథా•ర్థంబయ్యనే నిత్తరిం
భవదంఘ్రిస్మరణం జరించితి కృపం • బాలింపుమో దేవ బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువ•ర్యా భక్తకల్పద్రుమా॥ 66

మ॥ అవనీభృద్గణ శీర్షవర్ధనుడు విష్ణ్వాంశుఁడ భృగోత్తముసఁడ
భువనత్రాసకరుఁడ దశాస్యునిబలింపుల్ జూడ దోర్గర్వముఁడ
సవిశేషంబుగ చూరగొంటివి భవచ్చాతుర్యమేమందు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 67

మ॥ అవనిఁ కర్మచయానుబద్ధకృతులఁ దశ్రాంతవృత్తిఁ జరిం
చి వితాకుఁ వహించి జన్మములరాశిఁ గూలియాపట్ల ప్రా
గ్భవపుణ్యాంబునన్ నినుఁ దలచు సద్భాగ్యంబువాటిల్లె బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 68

మ॥ సవముల్ చందనసంకుమంబులు మహా సౌధావళుల్ మంచియ
భ్యవహారంబులు హారముల్! తురగముల్ !యజ్ఞైతుణల్ శాశ్వతం
బవిమాకంచుదలంతు రజ్ఞులిపుడాహా వారి నేమందు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 69

మ॥ అవనీధ్రంబులు కందుకంబులుగ క్షీరాంభోనిధిఁ హైమబిం
దువులుంగా నొనరించి వానినిమరిఁ ద్రోద్రోసనుద్యద్గతిఁ
అవలన్నిల్పగజాలెదీవపుర నీయాజ్ఞాప్తి కేమందు, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 70

మ॥ రవిచంద్రావరణంబుపై రుచిరభాస్వత్ సత్కటీకా
సవిధస్థానమునఁ శివాంబురుహరుట్సంకీర్తనౌన్నత్య నా
స్థవిశేషంబగు నీదుతేజమును హృద్ధామంబునఁ జేర్తు, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 71

మ॥ అవనీధ్రంబులు తారకల్ గ్రహగణంబాదిత్యులుఁ యక్షులుఁ
దివముల్ సంధ్యలు రాత్రులుఁ ఋతువులుఁ దేవద్రుమంబుల్మహా
భువనంబు ల్భవదీయరూపములుగా ముఖ్యంబుగానెంతు, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 72

మ॥ ఎవడాత్మీయు డెవండుపాయఫణితుం డెవ్వాడుసద్బోధకుం
డెవడస్వర్థవిపశ్చితుం డెవడహా వీక్షించినఁ బ్రోవ ని
న్నివిధాలన్దమసాయమేకలదటంచిప్డేనుధ్యానింతు, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 73

మ॥ అవనిన్ భక్తులటన్న గౌరవము దేవాధీశ నీకెప్పుడ
ర్ణావమున్ గట్టినపట్ల సద్యుపకృతిన్ గావించు చిర్రోడమున్
భువి బాలింపవె దేవదేవ త్రిజగత్పూజ్యా రమాలోల, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 74

మ॥ భవకాంతారమహాకుఠార! మునివిస్వజ్ఞాతదూతాభ్రధి
క్ప్రవమానంబు విపత్తమిస్రదళితప్రాలేయరుగ్మిత్రమున్
అవినాభావభవత్స్వరూపము మహాత్మా జూపుమిప్పట్ల, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 75

మ॥ అవకుంఠై జనకుండునిన్నుగని యోయయ్యా మదీయాజ్ఞ ని
క్కువమాభక్తిదలిర్పబూనుమన జంకున్ గొంకులేకుండగన్
భువిలోనన్ పితృవాక్యమున్ నడిపి యేపున్ గాంచితౌ దేవ, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 76

మ॥ ధవళాబ్జాతవిశాలనేత్ర విహగేంద్రారాటధారాధర
చ్ఛవిధిక్కారిశరీరరత్నమయ భాస్వత్సత్కిరీటాంగద
ప్రవిభాభాసిత శత్రురాడ్విజిత రోపాభూప చిద్రూప, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 77

మ॥ అవురా శాపవశంబుచే వనములోనశ్మాకృతిన్ బూనిన
ట్టి ప్రవీడ్ధారనహాల్య నుత్సుకత నట్టేపాదధూళిన్ పున
ర్భవతన్ జేసిన నీచరిత్రములు దేవా నేనువర్ణింతు, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 78

మ॥ నవచాంపేయసుమాభఘోణ ఘనబాణాక్షిప్తదంభేణ కు
త్సవసిష్టాత్రిముఖామరాషిన్ పుషితోదారాధ్వపారీణ వి
శ్రవశాపత్యలతాకృపాణ భుజగస్పర్ద్ధకంఖాణ, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 79

మ॥ అవయోగ్యుల్మను కౌరవుల్ సభనుమున్ట్టై యున్న పాంచాలినిన్
అవమానంబొనరింప నిన్నుమది కృష్ణాయంచు ప్రార్థింపగా
నవలారత్నముగాంచి శోకలిడితన్నా దీనసంరక్ష! బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 80

మ॥ నవనీతాంబరబద్ధరాజము మహానందాస్పదంబుల్ లస
న్నవనీతోపమముల్ ఘనోల్లసితముల్ నానాష్టగంధాద్యమై
భవమానీతనువిప్లుజాపుము కృపాపారీణ సర్వేశ, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 81

మ॥ అవనీజాతనవాంకృతిన్ జనకు మారీచాసిన్ విరాధున్ దివిన్
దివిషద్వర్గముసన్నుతింప శరమర్ధిన్ గూర్చి హింసింప శా
పవిముక్తిన్ గనెవాడు నీమహిమ దల్పన్ సాధ్యమా మాకు, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 82

మ॥ పవమానోద్భవుడగ్రభాగమున దా భక్తిన్ బ్రశంసింపగా
రవిపుత్రాంగదజాంబవద్గవయ ధీరవ్రాత మిర్వంకలన్
స్తవముల్ జేయగ సీతతో మెలగు నీజాడల్ విలోకింతు, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 83

మ॥ అవనిన్ సంయమిబెట్టుశాపమున ఘోరాకారుడై పెద్దబా
హువులున్ బారలుసాచి జంతువులప్రాణముల్ బెట్టి భక్షించున
ట్టి విశేషోదరుచేతులన్ మునిమి ప్రౌఢిన్ గాంచితో దేవ, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 84

మ॥ దివిషద్వర్గులకైన రోపణము నెంతే జేయగా లేని యా
భవుసత్కార్ముకము న్క్రమాప్తివడి కుంభల్లీల దైకెత్తి రా
జవితానంబులు వ్రీడబార ధరణీజన్ గొంటివా దేవ, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 85

మ॥ భవజాలామయభేషజంబు శుభకృత్ప్రారంభసన్యాఘ నీ
రవిశేషంబువివర్గపర్వతశతారంభో భవన్నామముల్
రవివంశాంబుధిచంద్ర ప్రత్యహము హృద్రాజీవమందుంతు, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 86

మ॥ నవకంబుల్ దిరమా నయేరికిలగోసన్ నిత్యమాభోగముల్
నవరంగంబులు శాశ్వతంబె యవి స్వప్నప్రాయముల్ గాని కృ
త్యవబోధంబున నిన్నుగాంచుటయె ధన్యంబండ్రు జన్మంబు, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 87

మ॥ శివమై యక్షరమై ప్రశాంతమయి రాజీవోద్భవానేకదే
వవిపద్వారకమై మహాసుఖదమై వాసించు నీరూపమున్
శివరూపంబని మ్రొక్కి వేడదు కృపాసింధో నను బ్రోవు, బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 88

మ॥ సవనంబుల్ !నిగమంబులున్ !పావనముల్ !సమ్యగ్వ్రతంబుల్ ! సుప
ర్వవితానంబులు! దైత్యదానవనరవ్రాతంబులున్ నీదురూ
పవిశేషంబులటంచు మ్రొక్కెదను శుంభద్భక్తి నెల్లప్డు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 89

మ॥ నవపంకేరుహలాంగలధ్వజనహీనఛత్రపాఠీన! క
ల్పవితర్ద్యంకుశ చక్రసంకలితమా త్వత్పాదముల్ నాకు! జూ
పి వెసన్ ధన్యునిజేయుమో భవహరా విశ్వేశవిశ్వాత్మ బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 90

మ॥ అవురా నీమును శైశవక్రియలు నేనాత్మన్ దలంపం విచి
త్రవినోదంబులు జెప్పనేరుతునె నాతండ్రీ ప్రహ్లాదాంచత్ప్రథా
కువరున్ వత్సుని జెండిలోకులకు లంగ్గుల్ గూర్చితే దేవ బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 91

మ॥ భువనాళుల్ భవదీయసద్మములు నంభోజారియున్! లోకబాం
ధవుడున్! నీనయనంబులెంచగ మహాన్ తారాద్వ్యమే పాదముల్
అవురా నిన్ను నుతింపనేరికగు మాయయ్యా కృపన్ జూడు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 92

మ॥ వివిధాజాండకటాహమధ్యములనో విశ్వేశ నీవుండి! స
ర్వవిధాలన్ బరిరక్షణక్రియకు భారంబూని మర్త్యాకృతిన్
భువిజెన్నొందితివయ్య నిద్రఢిమకేపున్ మాపు గీర్తింతు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 93

మ॥ నవనీరేజదళాక్ష పూర్వమునదా నాళీకజన్ముండు! సృ
ష్టివిశేషంబుగ జేసి తత్కృతిని భ్రష్టీభూతమున్ జేయగో
నివహశ్రేణిని గోపికావళిని ధాత్రిన్ జేసితీవార బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 94

మ॥ అవిధేయత్వముచేత మిన్నగసి బిట్టాక్రోశముఁ జేయు! న
ర్ణవభంగంబుల భంగముఁ నెరపి విన్నాణంబుగా దైత్యదా
నవబృందంబుల గీటడంచితివి దీనత్రాణసర్వేశ బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 95

మ॥ పావరుఁ గల్గిన వాసవాత్మజుని తెప్పుఁ జేసి జంపింప సా
రి విశేషంబుగ నిన్ను వేడగ ధరిత్రిఁ వానికీశ ప్రభో
త్సవతఁ దారిచి వాలిగూర్చితివి నీసామర్థ్యమేమందు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 96

మ॥ నవకోదార విపస్వదేట్కరికరోన్నత్యాప నోదంబు యో
ర్మివరానేక లసద్ఘృణీవలయతామేయత్వముఁ త్వత్కరం
బవలఁ జూపి మదీయసాధ్వసము నామయ్యా దొలంగింపు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 97

మ॥ అవలేపాన్వితులైన కౌరవులు మున్నా భీలులై రమ్మలఁ
స్తవనార్హుండగు నిన్ను గట్టగ నితాంతాలోచనల్ జేసి న
ట్టివి మూఢాళికి విశ్వరూపతి నటింపఁ బారరే దేవ బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 98

మ॥ తవభక్తుండగు నాకు నేమిడి దాసిదాతృత్వముఁ గంము, భూ
షవితానంబులుగోర! వాహనములాస్థఁ గోర! వస్త్రాంబులుఁ
కవలంబేమియుగోర! నిఁ గలయనే గాంక్షించితిఁ నేను బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 99

మ॥ అవనీభక్తులుకుయ్యిడఁ మనుపఁ గాసందమానంద్రు! భా
ర్గవికిఁ జెప్పక శంఖచక్రములదాల్పఁ డెందమందెంచకఁ
రవివంశాగ్రణి మున్న జేంద్రవరునిఁ రక్షించితౌ దేవ బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 100

మ॥ అవివేకజ్ఞత మున్న శూర్పణఖ కామంధత్వమే పార! ని
న్నవలోకింపగ దానిగైకొనక కర్ణద్వంద్వముఁ నాశికం
బవలఁ గోయగ జేసినట్టి నినునే నశ్రాంతముఁ గొల్తు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువర్యా భక్తకల్పద్రుమా॥ 101

మ॥ భవదాజ్ఞన్ మనుజత్వమబ్బనికనో ♦ పద్మాక్షునా కిప్డు దు
ర్భవముల్ బాపిస్వసన్నిధిన్ నిలుపనే ♦ ప్రార్థించితిన్ దేవరా
భువనత్రాణ పరాయణా సుచరితా♦భూతేశ సంస్తుత్య బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువ♦ర్యా భక్తకల్పద్రుమా॥ 102

మ॥ అవినీతిన్ విపులావలేపమున సీ♦తాబ్జాక్షి వక్షంబు ద్వా
తువివస్వద్వీపదున్నతోన్నమితనై ♦ జప్రమాణపాతంబునన్
నవయంజేయ పరాభవించితిని దీ♦నత్రాణ సర్వేశ బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువ♦ర్యా భక్తకల్పద్రుమా॥ 103

మ॥ అవలీలన్ మదినిన్ దలంచి జప♦త్యాసక్తితో జేయలే
దవలోభంబునడంచి పెద్దల మృదూ♦త్యాలాపముల్ యెప్పుడున్
లవలేశంబు వినంగలేదు ననుయే♦లాబ్రోతువో దేవ బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువ♦ర్యా భక్తకల్పద్రుమా॥ 104

మ॥ కవితాలోపములెన్నియో గలవు నా♦గ్రంథంబునన్ దీని శా
క్యవిశేషంబెరిగించెదన్ వినుము భ♦క్తత్రాణ నీభక్తియుం
కువగా జేసి రచించి నీకిడితిగొం♦కున్ లేక గైకొమ్ము బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువ♦ర్యా భక్తకల్పద్రుమా॥ 105

మ॥ అవివంశాధిప! మీనకూర్మకిటిమర్త్యానేక పాగాత్రి వ
ర్ణివర బ్రాహ్మణ రామరామజిన క♦ల్కిరూపముల్ దాల్చి మ
క్కువ బెంపారనిజా శ్రితావళుల కో♦ర్కుల్ దీర్చితౌ దేవ బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువ♦ర్యా భక్తకల్పద్రుమా॥ 106

మ॥ రవివంశాధిప నీకు భక్తుడను భా♦రద్వాజగోత్రుండ శా
స్త్రవిదాగ్రేసర పాలకిన్ విహితుడన్ ♦ రామయ్యకున్ బుత్రుడన్
స్తవమున్ జేసితి భోనగిర్యమరశాస్త్రిన్ నన్ను రక్షించు బ
య్యవరాధీశ సురేశవంద్య రఘువ♦ర్యా భక్తకల్పద్రుమా॥ 107

మ॥ సవనేశా జయమంగళంబు జనక♦త్మాజాత చేతోంబురు
ట్కువలామోదపనీకుమంగళము మా♦కున్ నిత్యకల్యాణవై
భవముల్ గూరిచి బ్రోవుమో భవహరా ♦ పాథోధిగంభీర, బ
య్యవరాధీశ దినేశవంద్య రఘువ♦ర్యా భక్తకల్పద్రుమా॥ 108

13412